

తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు


తెలంగాణ
# జీవగడ్డ

ఎడిటర్:
మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక








ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ ,మంగళవారం 03-02-2026 సంపుటి :02 సంచిక : 112 పేజీలు :02 వెల : 3.00


# ఓట్ల కోసమే ఇందిరమ్మ ఇళ్లు

**గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ఓట్లు దండుకున్నదే**
**కానీ ప్రజలకు చేసిందేమీ లేదని**
**తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు విమర్శించారు.**



**హైదరాబాద్, ఫిబ్రవరి 02:**
రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు నిప్పులు చెరిగారు. సోమవారం హైదరాబాద్‌లోని హోటల్ పీపుల్స్ ప్లాజాలో 'బూటకపు హామీలు - మోసపూరిత వాగ్దానాలు' అంటూ కాంగ్రెస్ అరాచక, అవినీతి పాలనపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు ఛార్జ్‌షీట్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ బూటకపు హామీలు, మోసపూరిత వాగ్దానాలు, సేవ్ తెలంగాణ, ఓట్ బీజేపీ థీమ్‌తో ఈ ఛార్జ్ షీట్‌ను విడుదల చేశామన్నారు. గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ఓట్లు దండుకున్నదే కానీ ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు.రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వలేని పరిస్థితుల్లో రేవంత్ ప్రభుత్వం ఉండటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఉస్మానియా యూనివర్సిటీకి రూ.1000 కోట్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని.. కానీ నేటికి ఒక్క పైసా కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ పథకం కింద వేల కోట్ల రూపాయిల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో విద్య, వైద్యం పూర్తిగా కుంటుపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.

2



# సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురు

**ఢిల్లీ, ఫిబ్రవరి 2 :**
సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురైంది. బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్త నల్లబాలుపై రాష్ట్ర హైకోర్టు తీర్పును తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్‌ను సుప్రీం న్యాయస్థానం డిస్మిస్ చేసింది.సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్త నల్లబాలు పోస్టులు పెట్టారని పోలీసులు మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఈ కేసుపై గతంలో విచారణ చేపట్టిన రాష్ట్ర హైకోర్టు.. సదరు ఎఫ్ఐఆర్‌లను కొట్టివేస్తూ పలు మార్గదర్శకాలను జారీ చేసింది. సోషల్ మీడియా పోస్టులపై మెకానికల్‌గా కేసులు నమోదు చేయొద్దని పోలీసులకు సూచించింది. ఈ మార్గదర్శకాలు ఇబ్బందికరంగా ఉన్నాయని తెలంగాణ ప్రభుత్వ తరఫు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా గతంలో ప్రస్తావించారు. ఈ కేసును తాజాగా విచారించిన సుప్రీం న్యాయస్థానం.. హైకోర్టు తీర్పును అభినందిస్తున్నామని, మార్గదర్శకాలు ఇవ్వడంలో తప్పేమీలేదని స్పష్టం చేసింది.

## రైలు కింద పడి తల్లీపిల్లల ఆత్మహత్య

2





# కేటీఆర్ వ్యాఖ్యలు నియంతృత్వం

**రాచరికపు పోకడలకు నిదర్శనం**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

మాజీ మంత్రి కేటీఆర్ టార్గెట్‌గా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శలు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో చెడ్డ వాళ్లకి ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారా అని ప్రశ్నించారు. కేటీఆర్ మాటలు నియంతృత్వం, రాచరికపు పోకడలకు నిదర్శనమని విమర్శించారు.

**హైదరాబాద్, ఫిబ్రవరి 2 :** మాజీ మంత్రి కేటీఆర్ టార్గెట్‌గా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శలు చేశారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో సోమవారం మీడియాతో కవిత మాట్లాడారు. మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎవరు నిలబడ్డ కారు గుర్తుపై ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారని ప్రస్తావించారు.చెడ్డ వాళ్లకి ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారా అని ప్రశ్నించారు. కేటీఆర్ మాటలు నియంతృత్వం, రాచరికపు పోకడలకు నిదర్శనమని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో కులం కాదని.. గుణం చూసి ఓటేయాలని పిలుపునిచ్చారు. పైసలు కాదని.. పని చేసేవారికి ఓటు వేయాలని సూచించారు. మంచి అభ్యర్థులు ఏ పార్టీ నుంచి పోటీ చేసిన ఓటు వేయాలని కోరారు. తెలంగాణ జాగృతి తరఫున మంచి అభ్యర్థులు ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై పోటీ చేస్తున్నారని కవిత పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులారా బీ అలర్ట్!

**ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే ఉద్యోగం ఊడినట్లే!**



ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనరాదు.ప్రచార ఫోటోలో ఒక్క ఫోటో దొరికిన ఇంతే సంగతులు.మున్సిపల్ ఎన్నికల ప్రచారం రెండు రోజుల్లో జోరందుకొంటుంది.ఈ సమయంలో,ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ పార్టీల సభల్లో,ప్రచారాల్లో పాల్గొంటున్నారా? వాట్సాప్, ఫేస్‌బుక్‌లలో ఫలానా పార్టీకి మద్దతుగా పోస్టులు పెడుతున్నారా? అయితే,తస్మాత్ జాగ్రత్త! మీ ఉద్యోగం ప్రమాదంలో పడినట్లే! పుర పోరు నేపథ్యంలో, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం (టీఎస్ఈసీ) ప్రభుత్వ ఉద్యోగులకు తీవ్రమైన హెచ్చరికలు జారీ చేసింది.ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే,వేటు వేయడానికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేసింది.

# నీకు ఎవరూ లేరు, ఇక భయం లేదు!

విరామ చిహ్నాలను తన్నిపారేసి, అవునూ కాదని నానుస్తూ, దీర్ఘంగా అర్థరాహిత్యాన్ని మోస్తూ పాకుతున్న వెయ్యి కాళ్ళ కీటకాల్లా కనపడతాయి కాఫ్కా వాక్యాలు (కానీ ఏ ఒక్క అక్షరమూ...

నీకు ఎవరూ లేరు, ఇక భయం లేదు!

విరామ చిహ్నాలను తన్నిపారేసి, అవునూ కాదని నానుస్తూ, దీర్ఘంగా అర్థరాహిత్యాన్ని మోస్తూ పాకుతున్న వెయ్యి కాళ్ళ కీటకాల్లా కనపడతాయి కాఫ్కా వాక్యాలు (కానీ ఏ ఒక్క అక్షరమూ నిరర్థకం కాదు). పదం పక్కన పదాన్ని దీక్షగా కూర్చోపెట్టి, పాఠకుడి చుట్టూతానే వాడి ఆజన్మాంత కారాగారవాసాన్ని కడుతూ, వాణ్ణి ముట్టడించేందుకు పటిష్టంగా నిర్మాణమవుతున్న కోటలు అనిపిస్తాయి కాఫ్కా కథలు. తన అస్తిత్వం బందీ కాబడిందని గ్రహించటం మానేసిన మనిషి ఇష్టంగా ఇరుక్కుపోయి, సంతోషంగా ఇబ్బందిని అనుభవిస్తూ వస్తున్న శిక్షాగృహాల నమూనాలు కూడా ఆ కథలు. ఆ శిక్షాగృహాల గోడలను పగులగొట్టుకోవటానికి ఉపయోగపడే పదునైన గొడ్డళ్ళు కూడా ఆ కథలే.

కాఫ్కా రచనలు పాఠకులను ఈ భూమ్మీంచి కాస్త ఎత్తుల్లో ఉపరిభ్రమణం చేయిస్తూ మానవ జీవిత అస్తిత్వాన్ని, దాని నుండి విడివడి, కొంచెం పైనుండి గమనించేట్టు చేస్తాయి. "అదిగో! అది నీ బందీఖానా. నీవు అక్కడ బ్రతకవలసిందే, పై అప్పీలు చేసుకునే వీలు కూడా నీకు లేదనే తీర్పు ఇచ్చేశారు" అనే హెచ్చరికా చేస్తాయి. అయితే ఆ శిక్షను మోసుకుని ఇక్కడకు వచ్చిపడ్డ మనిషి ఏం చెయ్యాలి? మామూలుగా ఏం చేస్తుంటాడుట? తనకు విధించిన తీర్పును ఎదిరించే ప్రయత్నంలో రకరకాల వాదనలు చేస్తూ (ఏ "వాదమై"నా వీగిపోయేదే), తన వాదమే తన అస్తిత్వం అని చెప్పుకుంటుంటాడు.

'మెటామార్ఫసిస్' కథలో గ్రెగర్ సంసా యాంత్రిక జీవితంతో విసిగి, మానవుడిగా తన ఉనికి అర్థరహితం కాకూడదనుకున్న మెలకువ తెచ్చుకున్న కీటకంగా మేలుకుంటాడు. 'ద జడ్జిమెంట్' అనే కథలో జార్జ్ తన 'ఖశ్రీఅవఖశీఅశీఅ వేదన'కు మందుగా పని చేసేది వివాహమా, రచనా వ్యాసంగమా అనే సందిగ్ధతలో తలమునకలవుతుంటే, తండ్రి "వెళ్లి దూకిచావు" అనే తీర్పు ఇస్తాడు. 'ద ట్రయల్' నవలలో జోసెఫ్ కె. సాదాసీదా బ్యాంకు ఉద్యోగిగా గానుగ ఎద్దులా తలవంచి బతికేస్తుంటే చెయ్యని పాపానికి ఒకరోజు పొద్దున్నే కోర్టు మనుషులొచ్చి "నిన్ను అరెస్ట్ చేస్తున్నాం" అంటారు. 'ద కాసల్' నవలలో ఖ. మానవసంచారం, ఎటువంటి ఆఫీస్, ఏ పై అధికారీ లేని ఊరుకు లాండ్ సర్వేయరుగా బదిలీ చేయబడతాడు. ఇలా కాఫ్కా పాత్రలకు శిక్షలు పడుతుంటాయి, కానీ వారి నేరం ఏమిటన్నది వారికి ఎవరూ చెప్పరు. న్యాయం కోరుతూ ఎటు పోవాలో ఎవర్ని కలవాలో తెలియదు. అసలు న్యాయస్థానం ఎక్కడుందో దానికి ప్రవేశం ఎలానో తెలీక గిజగిజలాడతారు

కాఫ్కా సున్నితమైన మనసు మీద ప్రతి ప్రభావమూ అత్యంత గాఢంగా పడేది. తీవ్ర మనస్తత్త్వ చింతన చేసేవాడు కాబట్టి తనను తాను ఏ పక్షపాతం లేకుండా విశ్లేషణ చేసుకునేవాడు. ఈ కారణంతోనే నిజజీవితంలోని సంఘటనలను, వ్యక్తులను కాఫ్కా ఉన్నదానికంటే చాలా తీక్షణంగా కథల్లో చిత్రించాడు.

పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాను అని కాఫ్కా చెప్పినపుడు, "ఆ పిల్ల కుచ్చుల జాకెట్ ఏదో వేసు కొని ఉంటుంది, ఆ యూదు ఆడవాళ్ళ వేషాలివన్నీ. నీవు వెంటనే పడిపోయి ఆ పిల్లతో పెళ్లి అనేస్తున్నావు" అన్న తండ్రి మాట, 'ద జడ్జిమెంట్' కథలో "వెళ్లో మునిగి చావు" అయింది. కఠినుడైన కథలోని తండ్రి నిజానికి కాఫ్కా స్వంత అంతరంగమే. వాస్తవ జీవితంలోని ప్రేరకాలను "ఇవి అసంబద్ధం" అనిపించే తీవ్రతతో రచనలోకి తేవడమే కాఫ్కా క్రాఫ్ట్. ఆ ప్రేరకాల ప్రభావాన్ని పెను బూతద్దంలో చూపిస్తూ భయోపేతంగా నిలబెడుతూనే, మరోవైపు ఇది కేవలం పీడకల అని రద్దు చేయడం కాఫ్కా కళ. అతని కథల్లోని వివిధ పాత్రలన్నీ తన అంతఃచేతనలోంచి వచ్చినవే. నేరభావన, తిరగబడాలనే తత్త్వం -- మనిషి అంతఃకరణ అనే నాణానికి ఇరుముఖాలుగా చూపిస్తాడు. "నేను ఏ పాపం ఎరుగను అని ఎప్పుడూ అనుకోకు", "దేవుడి చికాకుకు రూపాలం మనం, మనకు నిష్కృతి లేదు", ఈ రెండూ కాఫ్కా వాక్యాలే.

# ఓట్ల కోసమే ఇందిరమ్మ ఇళ్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 02:**

ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటీ సంపూర్తిగా అమలు కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారులకు ఒదుతున్నాయని.. తద్వారా లక్షలాది మంది లబ్ధిొందుతున్నారని వివరించారు. షో పుటప్ తప్ప.. రాష్ట్రంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు లేదంటూ రేవంత్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఓట్ల కలెక్షన్ల కోసమే ఇందిరమ్మ ఇళ్లు అంటూ ఎద్దేవా చేశారు. మున్సిపాలిటీలకు చేసిందేమిటో చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన నిలదీశారు.7 మున్సిపల్ కార్పొరేషన్లలో టాక్సీల పేరు మీద భారీ కుంభకోణం జరుగుతోందని విమర్శించారు. దీనిలో రూ. 250 కోట్లకుపైగా కుంభకోణం జరిగిందని వివరించారు. మున్సిపాలిటీలకు వచ్చే నిధుల్లో ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నవేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో రహదారులన్నీ అధ్వానంగా మారాయని.. నిత్యం రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో క్రైమ్ విపరీతంగా పెరిగిపోయిందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయిందన్నారు. డ్రగ్స్‌కు కేంద్రంగా తెలంగాణ మారిపోయిందంటూ మండిపడ్డారు.హిందూ దేవాలయాలపై దాడులు పెరుగుతున్నాయన్నారు. చివరకు దేవాలయాల భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మారుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. కమిషన్, కాంట్రాక్ట్, కరప్షన్ ప్రభుత్వమని అభివర్ణించారు. ఇది 40 పర్సెంట్ కమిషన్ ప్రభుత్వమని



వ్యంగ్యంగా అన్నారు. తమ ఫోన్లు ట్యాపింగ్ చేసి.. తమపైనే కేసులు పెట్టారని మండిపడ్డారు.ఫోన్ ట్యాపింగ్ చేయవలసిన అవసరం ఎందుకొచ్చిందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. తొలుత బీజేపీ నేతల ఫోన్లనే ట్యాపింగ్ చేశారని గుర్తు చేశారు. సేవ్ తెలంగాణ.. ఓట్ బీజేపీ నినాదంతో ప్రజల్లోకి వెళ్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఆలోచించాలని, గతంలో రెండు పార్టీలకు అవకాశం ఇచ్చారని.. ఒకసారి బీజేపీకి కూడా అవకాశం ఇవ్వండంటూ టీ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు విజ్ఞప్తి చేశారు.

# రైలు కింద పడి తల్లీ-పిల్లల ఆత్మహత్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, 2026:**

హైదరాబాద్ చర్లపల్లి రైల్వేట్రాక్‌పై తల్లి తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్యకు పాల్పడిన హృదయవిదారక ఘటన తెలుగు రాష్ట్రాలను తీవ్రంగా కలచివేసింది. ఈ ఘటన వెనుక తీవ్ర ఒంటరితనం, మానసిక ఒత్తిడి కారణాలుగా ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు.పోలీసుల వివరాల ప్రకారం, మృతురాలు విజయరెడ్డి భర్త గత నాలుగు సంవత్సరాలుగా ఉద్యోగరీత్యా దుబాయ్‌లో ఉంటున్నాడు. భర్త దూరంగా ఉండటంతో విజయరెడ్డి ఒంటరిగా పిల్లల బాధ్యతలు చూసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితి ఆమెపై మానసిక ఒత్తిడిని పెంచి ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఘటనకు ముందు విజయరెడ్డి తన ఇద్దరు పిల్లలు చేతన రెడ్డి, విశాల్ రెడ్డిని కారులో చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు తీసుకెళ్లింది. స్టేషన్ పార్కింగ్‌లో కారును నిలిపి,"నాకు జీవించాలని లేదు. నేను లేకపోతే నా పిల్లలు ఒంటరిగా మిగిలిపోతారు"అంటూ సూసైడ్ నోట్ రాసి కారులో వదిలినట్లు పోలీసులు గుర్తించారు. అదే లేఖను ఫొటో తీసి తన వాట్సాప్ స్టేటస్‌గా కూడా పెట్టినట్టు వెల్లడించారు.అనంతరం తల్లీ--పిల్లలు రైల్వేట్రాక్‌పైకి వెళ్లి రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. ఘటనకు సంబంధించిన పూర్తి కారణాలు



తెలుసుకునేందుకు పోలీసులు కేసు నమోదు చేసి లోతైన విచారణ చేపట్టారు.ఈ విషాద ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులు కన్నీటిపర్యంతమయ్యారు. కాగా, ఆదివారం సాయంత్రం బీబీనగర్‌లో తల్లీ--పిల్లల అంత్యక్రియలు అత్యంత విషాద వాతావరణంలో నిర్వహించారు.ఈ ఘటన మానసిక ఆరోగ్య సమస్యలు, కుటుంబ మద్దతు ప్రాముఖ్యతపై మరోసారి సమాజాన్ని ఆలోచింపజేస్తోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు-దోషులను జైలుకు పంపాలి

**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 2**

ఫోన్ ట్యాపింగ్ కేసుపై బీజేపీ మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. సిట్ విచారణ త్వరలోనే పూర్తి కావాలని, దోషులను జైలుకు పంపాలని కోరారు. తప్పు చేసినవారు కొడుకైనా, కూతురైనా జైలుకు పంపుతానని.. 2014 జూన్‌లో మాజీ సీఎం కేసీఆర్ శాసనసభలో మాట్లాడారని ప్రస్తావించారు రఘునందన్. ఆ మాటలు.. కేసీఆర్‌కు కూడా వర్తిస్తాయని స్పష్టం చేశారు. సోమవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో ప్రచారంలో రఘునందన్ రావు పాల్గొని ప్రసంగించారు.గజ్వేల్ అభివృద్ధిలో కాంగ్రెస్ సర్కార్ పాత్ర లేదు..గజ్వేల్ అభివృద్ధిలో కాంగ్రెస్ సర్కార్ పాత్ర ఏమీ లేదని బీజేపీ ఎంపీ విమర్శించారు. మాజీ సీఎం కేసీఆర్ తాను పోటీచేసిన గజ్వేల్‌కు 'గడ' అని పేరు పెట్టారని.. సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్‌కు 'కుడ' అని పేరుపెట్టారు తప్ప.. ఆ నియోజకవర్గాల ఆర్థిక స్థితిగతుల్లో ఎలాంటి మార్పులూ లేవని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో గజ్వేల్ అభివృద్ధికి నోచుకోలేదని, రెండేళ్లుగా సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఏమాత్రం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు.హైదరాబాద్‌కు మూడు హై స్పీడ్ రైళ్లు..కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను విమర్శించే మూర్ఖులంతా అంధులేనని ఎంపీ రఘునందన్ విమర్శించారు. 'కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు సున్నా అని ఒక్కొకరు ఒక్కో తీరుగా మాట్లాడుతున్నారు. ఒకే కుటుంబం నుంచి ఒక్కొక్కరు ఒక తీరుగా వ్యాఖ్యానిస్తున్నారు. బడ్జెట్‌పై ఒక దిక్కు కేటీఆర్.. ఇంకో దిక్కు హరీశ్‌రావు, కవిత మాట్లాడుతున్నారు. కేంద్ర బడ్జెట్‌లో దక్షిణ భారతదేశానికి 7

తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక




# భారత్‌తో మ్యాచ్ ఆడకపోవడం బాధాకరం

## పాక్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది

టీ20 ప్రపంచ కప్ 2026 ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నీలో పాల్గొంటాం కానీ భారత్‌తో మ్యాచులు ఆడబోమని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తెలిపింది. అయితే ఈ అంశంపై పాక్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది స్పందించాడు.

ఇంటర్నెట్ డెస్క్: టీ20 ప్రపంచ కప్ 2026 ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నీలో పాల్గొంటాం కానీ భారత్‌తో మ్యాచులు ఆడబోమని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తెలిపింది. ఈ టోర్నీ నుంచి బంగ్లాను తొలగించినందుకు నిరసనగా పాక్.. భారత్‌తో మ్యాచులను బహిష్కరిస్తుందని వెల్లడించింది. కాగా కొలంబో వేదికగా ఫిబ్రవరి 15న టీమిండియా-పాక్ తలపడాల్సి ఉంది. అయితే భారత్‌తో మ్యాచ్ బహిష్కరించాలన్న పాక్ ప్రభుత్వ నిర్ణయంపై ఆ దేశ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది స్పందించాడు.‘రాజకీయాలు తలుపులు మూసినప్పుడు క్రికెట్ తలుపులు తెరుస్తుందని నేను ఎప్పుడూ నమ్ముతాను. కానీ టీ20 ప్రపంచ కప్ 2026లో భారత్‌తో పాక్ ఆడకపోవడం బాధాకరమైన విషయమే. అయినప్పటికీ మా ప్రభుత్వ నిర్ణయాన్ని గౌరవిస్తాను. ఇప్పుడు ఐసీసీ.. మాటలతో కాకుండా చర్యలతో తాము నిష్పక్షపాతంగా ఉన్నామని నిరూపించాల్సిన సమయం వచ్చింది. ఐసీసీ నిర్ణయంపైనే పాక్ తదుపరి కార్యాచరణ ఆధారపడి ఉంటుంది’ అని షాహిద్ అఫ్రిది ఎక్స్ వేదికగా పేర్కొన్నాడు

### అఫ్రిది వ్యాఖ్యలపై చర్చ

క్రీడలు, రాజకీయాలు వేరుగా ఉండాలని చెప్పే అఫ్రిది.. ఇప్పుడు ప్రభుత్వ జోక్యాన్ని సమర్థించడంపై క్రికెట్ వర్గాల్లో చర్చ మొదలైంది. ఇటీవల వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో భారత్ లెజెండ్స్ జట్టు పాకిస్తాన్ లెజెండ్స్‌తో మ్యాచ్ ఆడకపోవడంపై అఫ్రిది తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో శిఖర్ ధావన్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు కూడా తీవ్ర వివాదాస్పదమయ్యాయి. ఈ నేపథ్యంలో అఫ్రిది ఇప్పుడు ప్రభుత్వ నిర్ణయానికి మద్దతు ఇవ్వడం పద్ధతిగా లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. క్రీడా వేదికపై రాజకీయాల ప్రభావం మరోసారి తీవ్ర చర్చకు దారితీసిందని అంటున్నారు.



పాక్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది

తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్:
మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక



# చరణ్ కన్నా ముందు కవలలకు జన్మనిచ్చిన స్టార్స్ వీరే



ఆనందమానందమాయె అంటూ మెగాస్టార్ ఫ్యాన్స్ సంతోషంగా సంబరాలు చేసుకుంటున్నారు. తమ అభిమాన హీరో ఈ యేడాది సంక్రాంతికి 'మన శంకరవరప్రసాద్ గారు'తో బిగ్ హిట్ అందుకున్న సందర్భంగా క్లౌడ్ నైన్ లో తేలిపోతున్నారు ఫ్యాన్స్.ఆనందమానందమాయె అంటూ మెగాస్టార్ ఫ్యాన్స్ సంతోషంగా సంబరాలు చేసుకుంటున్నారు. తమ అభిమాన హీరో ఈ యేడాది సంక్రాంతికి 'మన శంకరవరప్రసాద్ గారు 'తో బిగ్ హిట్ అందుకున్న సందర్భంగా క్లౌడ్ నైన్ లో తేలిపోతున్నారు ఫ్యాన్స్. ఇక తమ హీరో నటవారసుడు రామ్ చరణ్ కు జనవరి 31వ తేదీన కవలలు జన్మించడం, అందులో తమ హీరో కోరుకున్నట్టుగానే ఓ మగపిల్లవాడు ఉండడం అభిమానులకు మరింత ఆనందం కలిగిస్తోంది. మెగాస్టార్ చిరంజీవి బంపర్ హిట్ కొట్టడం, ఆయనకు మనవడు, మనవరాలు జన్మించడం రెండూ జనవరిలోనే చోటు చేసుకోవడంతో 2026 జనవరి మాసాన్ని ఎప్పటికీ మరచిపోలేం అంటున్నారు ఫ్యాన్స్. చెర్రీ, ఉపాసనకు ఇంతకు ముందో పాప ఉంది. సో- ఆమెకు ఓ తమ్ముడు, ఓ చెల్లి లభించారన్న మాట. దీంతో ఇంతకుముందు స్టార్స్ లో ఎవరెవరు ట్విన్స్ కు జన్మనిచ్చారో గుర్తు చేసుకుంటున్నారు సినీ ఫ్యాన్స్.

టాలీవుడ్ హీరో మంచు విష్ణు, ఆయన భార్య వెరోనికాకు కూడా మొదట్లో ట్విన్స్ జన్మించారు. వారి పేర్లు అరియానా, వివియానా - 2011లో వీరు జన్మించారు. తరువాత మంచు దంపతులకు 2018లో ఓ అబ్బాయి, 2019లో ఓ అమ్మాయి జన్మించారు. నటదర్శకుడు రాహుల్ రవీంద్రన్, గాయని చిన్మయి దంపతులకు కూడా కవలలు పుట్టారు... వారి పేర్లు ద్రిప్తా, శర్వాస్. ఇక అభినేత్రి నయనతార, దర్శకుడు విఘ్నేశ్ దంపతులకు కూడా కవల పిల్లలు ఉన్నారు. అయితే ఈ దంపతులు సరోగసీ ద్వారా కవలలను సంపాదించడం విశేషం. ఇక మన తెలుగు యాంకర్ ఉదయభాను కూడా మొదటి కాన్పులోనే ఇద్దరు ఆడపిల్లలకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. మంచు విష్ణు పిల్లలు అరియానా, వివియానా తెరపై కూడా కనిపించారు. వారిద్దరూ తండ్రి హీరోగా రూపొందిన 'కన్నప్ప'లో ఓ పాటలో నర్తించడమూ విశేషం.ఇక దక్షిణాదినే కాదు ఉత్తరాదిన సైతం పలువురు స్టార్స్ కు కవలల పిల్లలు జన్మించారు... వారిలో అందరికంటే ముందుగా గుర్తుకు వచ్చేది శత్రుఘ్న సిన్హా- పూనమ్ సిన్హా దంపతులకు లవ్-కుశ్ అనే కవలలు ఉన్నారు. అందాలతార సోనాక్షి సిన్హాకు ఈ ఇద్దరూ సొంత అన్నలు. సంజయ్ దత్, మాన్యతా కపుల్ కు షహ్రాన్, ఇక్రా అనే ట్విన్స్ జన్మించారు. సన్నీ లియోన్- డానియెల్ వెబర్ కు కవల మగపిల్లలు పుట్టారు. ప్రీతి జింటా సరోగసీ ద్వారా 2021లో ట్విన్స్ ను పొందింది... వారి పేర్లు జై, జియా.బాలీవుడ్ నోటెడ్ ఫిలిమ్ మేకర్ కరణ్ జోహార్ పెళ్ళి చేసుకోక పోయినా, 2017లో సరోగసీ ద్వారా యశ్, రూహి అనే కవలలకు తండ్రి అయ్యారు. బాలీవుడ్ నటి సెలీనా జైట్లీ కూడా 2012లో కవలల పిల్లలకు జన్మనిచ్చారు. ఇలా పలువురు మూవీ సెలబ్రిటీస్ ట్విన్స్ కు జన్మనిచ్చారు. ఇప్పుడు చెర్రీ, ఉపాసన కూడా ఈ జాబితాలో చేరారు. మరి తమ మొదటి సంతానానికి 'క్లీంకార' అని నామకరణం చేసిన చరణ్, ఉపాసన ఈ కవలలకు ఏ పేర్లు పెడతారో అన్న ఆసక్తి కూడా ఫ్యాన్స్ లో నెలకొనడం విశేషం. ఏది ఏమైనా తాత చిరంజీవికి, తండ్రి రామ్ చరణ్ కు ఈ కవలల కారణంగా అమితానందం సొంతమయింది..




# బెల్లా బెల్లా ఫుల్ సాంగ్ వచ్చేసింది



రవితేజ హీరోగా కిశోర్ తిరుమల దర్శకత్వం వహించిన చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. ఆషిక రంగనాథ్, డింపుల్ హయతి కథానాయికలు. సుధాకర్ చెరుకూరి నిర్మించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయం సాధించింది. తాజాగా ఈ చిత్రంలో సూపర్ హిట్ 'బెల్లా బెల్లా' సాంగ్ ను విడుదల చేశారు.